GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl. No.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0360
4	Work Number	D 1218
5	Page No (From... To)	1 to 4
6	Name of the Work	HARIS CANDRO PAKHYANAMU SATAKAMU DVIPADA
7	Subject	HARIS CANDRO

P.360
D.931
D.218

D. 931

B. 360 B. 1
~~B. 359.~~

D. 931
D. 1218

68 =

64
26

హరిశ్చంద్రోపాఖ్యానము
కలచికారావళము - D. 931

D No. 1218

35 -

12. 3. 46

1a. హరిశ్చంద్రోపాఖ్యానము (సంపూర్ణము)

D. No. 931.

36a. హరిశ్చంద్రోపాఖ్యానము. (ద్వితీయ)

D. No. 1218.

B. 36. D.12/8.

36 ద్విపద

సత్యలోకహరిశ్చంద్రోపాఖ్యానం ద్విపద ఆ

వలనవమున దలపోయు మానవేశులకు। వనవమున।
వనస్సు యటుందు। తలపోయు। విచారించగాను। మా
నవేశులకు। రాజులకు॥
దారుణ నరకబాధలు వింతగావు। దారుణ। భయం
కరమైనటువంటి। నరకబాధలు। నిరయకష్టము
లు। వింతగావు। ఆశ్చర్యములుగావు॥
వారకమున్నెంత వారికైన। వారక। వల్లెప్పుడు
న్ను। మున్ను। ముందు। ఎంతవారికైన। ఎంతయు
వారికైనప్పుటికిన్ని॥
నవతారములు గన్న ననురాగ మెలదవ। అవతార
ములు గన్నను। జననములు పొందగాను। అనురా
గ మెలదవ। సంతోషము గలుగగా॥
తవిలి యూపెలి వాడ తవిరాక బోండ్ల। ఈ పెలి
వాడ। ఈ మాలవాడలో వుండే। తవిరాకు బోం
డ్ల। స్త్రీలను। తవిలి। అంటు॥
మన్నించి సకల సామ్రాజ్య భోగములు। మన్నించి।
గొప్పజేసి। సకల। సమస్తములైన। సామ్రాజ్య। వి
శ్వర్యములయొక్క భోగములు। అనుభవములు॥
అన్నింజెన్నెంది యొప్పునా చెప్పినయట్టు। నా చెప్పినయ
ట్టు। నేను పలికిన ప్రకారము। చెన్నెందిన। సౌందర్య
ము నొందిన। ఒప్పును। ప్రకాశించును॥

Hariścandropākhyānamu Dvipada.

లంతకుపైపేరె యంతకుండెప్పు। అంతకుపై। దానికిమ
దను। పేరె। ఇతరమైన। అంతకుండు। యముడు। ఎప్పు
డు। ఎపుడు॥
ఇంత విచారింపనేటికిచ్చోట। ఇచ్చోట। ఈ స్థలమందు।
ఇంత విచారింపను। ఈలాగున చింతింపను। ఏటి
కి। ఎందుకు॥
ఇహలోకసౌఖ్యమనుభవమెన్నడోదవు। పరలోకసౌ
ఖ్య। ఆముష్మికసుఖములయొక్క। అనుభవము।
భోగము। ఎన్నడోదవు। ఎప్పుడు శిద్ధించును॥
నురుతరభోగంబులొల్లకచెడుట। ఉరుతర। ఘ
క్కిలి గొప్పలైన। భోగంబులు। అనుభవములు। ఒ
ల్లక। అక్కరలేక। చెడుట। నశించుట॥
యుదరు నజీర్ణభయంబున కల్యాడు। అదరు। ఒప్పు
చున్న। అజీర్ణభయంబున। జీర్ణము కాని భీతిచే
తను। కూడు విడిచి। అన్నము విసర్జించి॥
విడిచియూరక జచ్చు వెంగలి విధము। ఊరక జచ్చు।
వ్యర్థముగా చచ్చేటటువంటి। వెంగలి విధము। వె
ర్రి వాడివలెనే॥
నీతి విచారింపనేరవు నీవు। నీవు। ఈవు। నీతి। ధర్మ
మును। విచారింపనేరవు। యోచింపనేరవు॥
భూతలాధీశ దుర్బుద్ధులు మాని। భూతలాధీశ।
రాజా। దుర్బుద్ధులు మాని। దుష్టబుద్ధులను విడి
చి॥

కానిమ్మునేకునేకరకరియేల। కానిమ్ము। ఆలాంగు
నకానిమ్ము। అనగా। నా। స్త్రీలసంబంధముచేయుమ
నుట। నీకు। ఈకరకరియేల। ఈకలతయెందుకు॥
౧౧౦ ఘనుతంబగు మత్త్రపావనంబునను। ఘను
తంబగు। లోకవిఖ్యాతమైన। మత్త్రపావనంబు
నను। నా యొక్క ఆశ్రమమునందు॥
మందారమంజరీమంజుమరంద। మందారమం
దారవృక్షములయొక్క। మంజరీ। పూగుత్తుల
యందలి। మంజు। మనోజ్ఞమైన। మరంద। మక
రందముచేతను॥
నందదిందిందిరనందనారామ। నందత్। సంతోషిం
చుచున్న। ఇందిందిర। భ్రమరములతో గూడు
కొన్న। నందనారామ। నందనవనమందు॥
కమనీయవికసితకనకారవింద। కమనియ్య। మ
నోజ్ఞముగాను। వికసిత। పుష్పించినయటువంటి।
కనకారవింద। స్వర్ణకమలములుగల॥
కమలినీతటలతాగారలతాంత। కమలినీ। సర
స్సులయొక్క। తట। గట్లయందలి। లతాగార।
పొదరిండ్లయొక్క। లతాంత। తీగలనడుమను॥
రచితశయ్యాతలరతిరయగళిత। రచిత।
చేయబడినయటువంటి। శయ్యాతల। శయనస్థ
లమందు। రతిరయ। రతివేగముచేతను। గళి

త। జారినయటువంటి॥
కచభరసురపురగణికాకపోల। కచభర। కొప్పు
లుగలిగినటువంటి। సురపుర। స్వర్గమందున్నగ
ణికా। అప్సరస్త్రీలయొక్క। కపోల। చెక్కిళ్లతోను॥
కలితఘర్మోదకకణగణమిళిత। కలిత। కలుగుకొ
న్నటువంటి। ఘర్మోదక। చెమటయొక్క। కణ। బిందు
వులయొక్క। గణ। సమూహములతోను। మిళిత
కలుగుకొన్నటువంటి॥
మలయసమీరకోమలకంపితాగ్ర। మలయ
సమీర। మందమారుతములచేతను। కోమల। మృ
దువుగాను। కంపిత। చెలించబడ్డటువంటి। అగ్ర।
కొనలచేతను॥
మహితచిత్రధ్వజమాలాసహస్ర। మహిత
ప్రసిద్ధమైనటువంటి। చిత్రధ్వజ। విచిత్రమైనజెం
డాలయొక్క। మాలా। మాలికలయొక్క। సహ
స్ర। అనేకములతోను॥
౧౨౦ సహితచింతామణిసౌధపాళికల। సహిత। కూ
డుకున్నటువంటి। చింతామణి। దేవతారత్నముల
తో కూడుకున్నటువంటి। సౌధ। మేడయొక్క। పా
ళికల। ప్రదేశములయందు॥
నందదండెందంబునందునెయ్యంబు। అందందట। అ
చ్చటచ్చట। డెందంబునందు। హృదయమునందు।
నెయ్యంబు। ప్రేమ॥

జాందాందవనీయుందుముఖులతోఁగూడి। జాందాం
దను। స్నేహముపొందేయట్లుగాను। ఈయిందుము
ఖులతోఁగూడి। ఈచంద్రముఖులైనచందాలస్త్రీ
లతోఁగూడుకొని॥

వేడుకసరిపెదవేనినీకూంది। వేడుక। సంతోషము
నుసరిపెదవేని। చేసితివట్లాయెనా। నీకూందితో
డనే। నీయొక్కశరీరముతోనే॥

తోడనేనిన్నునింద్రునిపురికనుతు। నిన్ను। నినుఇంద్రు
నిపురికి। స్వర్గమునకు। అనుతు। పంపితును॥

నీక్షితికేమేరకెంతకమున్న। ఈక్షితి। ఈభూ
మియుందు। ఈమేరకు। ఈమర్యాదకు। ఇంత
కమున్న। ఇంతకుముందు॥

సాక్షిమాతండ్రిత్రిశంకుభూనాథు। మాతం
డ్రి। నీపిత్రువైన। త్రిశంకుభూనాథుడు। త్రిశం
కుమహారాజు। సాక్షి। ప్రత్యక్షవక్త॥

అనిననసజ్జనసాధురమ్మునికనియె। అనినను। ఈలాం
గననగాను। అజ్జనసాధుడు। ఆహరిశ్చంద్రమహా
రాజు। ఆమ్మునికి। ఆవిశ్వామిత్రునికి। అనియె।
పలికెను॥

కనుగొనినీపెంపుగణుతింపనరిది। నీపెంపు। నీ-
యొక్కఅభివృద్ధిని। కనుగొని। చూచి। గణుతింప।
నెన్నింపను। అరిది। ఆశ్చర్యము॥

తెలిసిచూడగతల్లిదెగనమ్మిదాసి। తెలిసిచూడ

గ। విచారించిచూడగాను। తల్లిదెగనమ్మి। తల్లిని
విక్రయించి। దాసిచేసిచి। తెలుత్తనుచేసిచి॥

ఆరంచిరిచిపాలిచ్చినప్రియముచింతింప। పాలిచ్చిన।
పాలియిచ్చినటువంటి। ప్రియము। ప్రేమ। చింతిం
పను। విచారింపగాను॥

నలయల్లసుఖముకైపాలవంటి। అలయల్ల
సుఖమునకై। అలాంటికొంచెసౌఖ్యమునకై। పాల
వంటికులము। పాలవలెనేనిర్మలమైనటువంటి
వంశమును॥

కులముమాలగజేసికొనిమనుచుంటి। మాలగ
జేసికొని। నీచముగాఁజేసుకొని। మనుచుంటి। జీ
వించియుంటిని॥

చలదళపల్లవాంచలములనశ్రులు। చల। చలిస్తావు
న్నటువంటి। దళపల్లవ। చిగురుటాకుయొక్క।
అంచలమున। తుదను। శ్రేలు। వేలాడుచున్నటు
వంటి॥

జలకణఛాతిసాక్ష్యంబుగాఁగ। జల। ఉదకము
యొక్క। కణఛాతిని। లేశమువలెనే। ఆశ్చర్యంబు
గాఁగను। వింతగాను॥

నెదలనూఁటాడునాయువునమ్మిమాల। దదల
ను। శరీరమందు। డోటాడు। అల్లలనాడుచు
న్న। ఆయువు। ఆయుష్యమును। నమ్మి। విశ్వసించి।

సటీకహరిశ్చంద్రోపాఖ్యానంద్విపదలాగ

మాల పడతులతో। చండాలస్త్రీలతోను॥
పడతులతోగూడి బతిమాలి వదయు। గూడి।
కలసి। బతిమాలి। శ్రైన్యముచేతవేడి। వదయు।పాం
దినయువంటి॥
సమవింత సాంమ్రాజ్యసుఖమునేనెల్ల। సువవిం
త। అతిశ్రేష్ఠమైనయువంటి। సాంమ్రాజ్యసుఖ
ము। రాజసాంఖ్యమును। ఏనెల్ల। నేనువెప్పను॥
నమరలోకంబొల్లనమరత్వమెల్ల। అమరలో
కంబొల్లను। స్వర్గలోకములను వెప్పను।అమరత్వ
మెల్లదేవత్వమున్న వెప్పను॥
బుద్ధినెందొకత్రోవబోవదునాకు। నాకు।బుద్ధి।
మతి। ఇంకొకత్రోవ। వేరొకదోవను। పోవదు।
చనదు॥
౧౫౦ వృద్ధరాజులు సన్నవీధినిబోయెదను। వృద్ధరా
జులు। పెద్దలైనభూపతులు। సన్నవీధిని। పోయిన
త్రోవను। పోయెదను। చనుచున్నాను॥
వేయుజెప్పినజెప్పు విడువకులంబు।
నామేలురాజ్యమైనను విడుతుగాని। వేయు
జెప్పిన। అనేకములు బల్కినప్పటికిన్ని। జెప్పు।
పల్కుము। నామేలు।నేను పాలించుచున్నయు
వంటి। రాజ్యమైనను। రాష్ట్రమైనప్పటికిన్ని।

విడుతుగాని విసర్జింతునుగాని। కులంబు। జా
తిని। విడువ। విసర్జించను॥

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS